ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ మండలాలాకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్
కామారెడ్డి

సోమవారం, మార్చి 23, 2026 పేజీలు : 5

# రైతుభరోసా విడుదల

**నర్మెట్ట రైతు ఉత్సవాల్లో మీట నొక్కిన సీఎం రేవంత్**

**నేడు రైతుల ఖాతాల్లో నిధుల జమ**

**తొలి విడతగా 70 లక్షల మందికి రూ.3600 కోట్లు**



యాసంగి పంటసాగుకు సంబంధించిన రైతు భరోసా నిధులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం విడుదల చేశారు. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో పామాయిల్ ఫ్యాక్టరీని ప్రారంభించిన అనంతరం రైతు ఉత్సవాల్లో పాల్గొన్న సీఎం.. ఈ సందర్భంగా సభావేదికపై మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివ్ష?సరెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్, దామోదర రాజనర్సింహతో కలిసి ల్యాప్ట్ష?పలో రైతుభరోసా నిధుల విడుదలకు సంబంధించిన బటన్ నొక్కారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన మాటప్రకారం ప్రతి సీజన్‌లో రైతుభరోసా పెట్టుబడి సాయం అందిస్తున్నామని తెలిపారు.

# చికెన్ రికార్డ్!

**కిలో ధర రూ 350, 370**

**ఒక్క వారంలోనే రూ.45 దాకా పెరిగిన ధర**

**నిజామాబాద్‌లో రూ.400కు చేరిన వైనం**

**పెళ్లిళ్లు, పండుగలతో చికెన్‌కు భారీ డిమాండ్**

**కోళ్లు బరువు పెరగకపోవడంతో తగ్గిన సరఫరా**

**ఎగుమతుల్లేక తగ్గిన గుడ్డు ధర.. డజను రూ.60**



# వరి రైతులకు షాక్



## రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి
# ‘ఇందిరమ్మ జీవిత బీమా’





తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం మరో వినూత్న పథకానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం, తాజాగా ‘ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా’ పేరుతో నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పించనుంది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని రేషన్ కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికీ జీవిత బీమా సౌకర్యం లభించనుంది.

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇటీవల అసెంబ్లీలో 2026-27 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మొత్తం రూ. 3,24,234 s

# రైతుభరోసా విడుదల

క్రితంసారి 9రోజుల్లోనే రూ.9వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని గుర్తుచేశారు. ఈసారి ఆర్థిక ఇబ్బందుల కారణంగా మూడు విడతలుగా రైతుభరోసా సహాయం చేస్తామని చెప్పారు. ప్రస్తుతం తొలివిడతగా రూ.3600 కోట్లు, మరో 20 రోజుల్లోగా రూ.2700 కోట్లు, ఆ తర్వాత 20 రోజులకు రూ.2700 కోట్లు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని వివరించారు. మొత్తంగా 45 రోజుల్లోపు రూ.9 వేల కోట్లు రైతులందరికీ అందుతాయన్నారు. రుణమాఫీ, రైతుభరోసా, వరిపంటకు బోనస్ విషయంలో రైతులకు లోటు లేకుండా చూసుకున్నామని చెప్పారు. సిద్దిపేట గడ్డపై నుంచి 70లక్షల మంది రైతులకు పెట్టుబడి సహాయం అందించడం సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. కాగా, రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం సోమవారం రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. ఈ విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 68.89 లక్షల మందికి లబ్ధి చేకూరనుందని, మొత్తం రూ.3,446.94 కోట్లను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు ప్రభుత్వ విభాగాలు పేర్కొన్నాయి.

## వరి రైతులకు షాక్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట పర్యటనలో వరి సాగుపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా రైతాంగంలో చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్రంలో మిగులు ధాన్యం నిల్వలు మరియు కేంద్ర ప్రభుత్వ కొనుగోలు పరిమితుల నేపథ్యంలో ఆయన రైతులకు పంట మార్పిడిపై కీలక సూచనలు చేశారు.తెలంగాణ సమాచారం

తెలంగాణలో గత కొన్ని ఏళ్లుగా వరి సాగు విస్తీర్ణం భారీగా పెరిగింది. దీనివల్ల ఉత్పత్తి అవుతున్న ధాన్యం అవసరానికి మించి ఉంటోందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రపంచ దేశాలన్నింటికీ బియ్యం సరఫరా చేసినా ఇంకా నిల్వలు మిగిలిపోయే పరిస్థితి ఉందని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ సీజన్‌లో కేవలం 50 లక్షల టన్నుల వరిని మాత్రమే కొనుగోలు చేస్తామని స్పష్టం చేయగా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 70 లక్షల టన్నులు సేకరించింది. ఈ అదనపు నిల్వలను ఏం చేయాలనేది ఇప్పుడు ప్రభుత్వం ముందున్న అతిపెద్ద సవాలుగా మారింది. నిల్వ ఉంచే సామర్థ్యం లేకపోవడం, ఎగుమతులపై ఆంక్షల వల్ల వరి సాగు రైతులకు భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని ఆయన హెచ్చరించారు.

కష్టం తక్కువని వరి వైపే మొగ్గు

రైతులు వరి సాగు వైపు ఎక్కువగా మొగ్గు చూపడానికి ప్రధాన కారణం అందులో శ్రమ తక్కువగా ఉండటమేనని ముఖ్యమంత్రి విశ్లేషించారు. ఇతర వాణిజ్య పంటలతో పోలిస్తే వరి సాగుకు యాంత్రీకరణ పెరగడం, నీటి సౌకర్యం ఉండటంతో రైతులు సులభమైన పద్ధతిని ఎంచుకుంటున్నారని తెలిపారు. అయితే, కేవలం కష్టం తక్కువని వరి పండించడం వల్ల మార్కెట్‌లో డిమాండ్ తగ్గి, రైతులకు గిట్టుబాటు ధర లభించని పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలపైనే ఆధారపడకుండా, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా రైతులు తమ ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని ఆయన కోరారు.

ప్రత్యామ్నాయ పంటలే పరిష్కారం

వరికి ప్రత్యామ్నాయంగా లాభసాటి పంటల వైపు మళ్లాలని సీఎం రైతులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా చిరుధాన్యాలు (మిల్లెట్లు), కూరగాయలు, పండ్లు, ఆకుకూరల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. వీటిని పండించడం వల్ల మార్కెట్‌లో నిరంతరం డిమాండ్ ఉండటమే కాకుండా, తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందే అవకాశం ఉంటుందని వివరించారు. భూసారాన్ని కాపాడుకోవడానికి మరియు ఆర్థిక స్థిరత్వం కోసం పంట మార్పిడి (జతీశీజూ ఱఅజవతీంఱటఱఅఛ్ఱశీఅ) అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. సిద్దిపేట వేదికగా ఆయన చేసిన ఈ సూచనలు రాబోయే రోజుల్లో తెలంగాణ వ్యవసాయ విధానంలో రాబోయే మార్పులకు సంకేతంగా కనిపిస్తున్నాయి

## చికెన్ రికార్డ్!

రాష్ట్రంలో చికెన్ ధరలు మండిపోతున్నాయి. ఆదివారం రికార్డు స్థాయిలో కిలో చికెన్ ధర రూ.350-370కు చేరింది. చికెన్ ధర ఈ స్థాయికి పెరగడం ఇదే మొదటి సారి అని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. గత ఆదివారం(15వ తేదీన) కిలో స్కిన్ లెస్ చికెన్ ధర రూ.325 ఉండగా.. ఇప్పుడు రూ.370కి చేరింది. అంటే.. వారంలోనే రూ.45 వరకు పెరిగింది. విత్ స్కిన్ చికెన్ (డ్రెస్డ్ చికెన్) కిలో రూ.320 పలకగా, లైవ్ చికెన్ రూ.210-220 మధ్య విక్రయించారు.నిజామాబాద్‌లో ఏకంగా కిలో ధర రూ. 400 పలికింది. ఇక బోన్‌లట?స చికెన్ కిలో రూ.700పైనే చెబుతున్నారు. వాస్తవానికి కొంతకాలంగా పెరుగుతూ వచ్చిన చికెన్ ధరలు... ఇటీవల మరింత వేగంగా పెరిగాయి. పంచాయతీ ఎన్నికలు, సమ్మక్క-సారక్క జాతర, ఆ తర్వాత మునిసిపాలిటీ ఎన్నికల ప్రభావానికితోడు పెళ్లిళ్ల సీజన్, రంజాన్ పండుగ నేపథ్యంలో చికెన్ డిమాండ్ భారీగా పెరిగింది. ఈ క్రమంలోనే సరఫరా తగ్గిపోవడంతో కిలో రూ.250గా ఉన్న ధర.. పెరుగుతూ వచ్చింది. దీనికి తోడు కొన్ని రోజులుగా వాతావరణ అసమతుల్యత వల్ల కూడా పెద్ద ఎత్తున కోళ్లు చనిపోయాయి. ఫామ్‌ల వద్దే కాకుండా, షాపులకు చేరిన తర్వాత కూడా కోళ్లు మరణిస్తుండటం పరిస్థితిని క్లిష్టంగా మార్చింది. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తగా కోడి పిల్లలను తెచ్చి పెంచుదామనుకునే రైతులు కూడా వెనుకడుగు వేస్తున్నారు.

కొన్ని వారాల క్రితం వరకు హైదరాబాద్ సమీప ప్రాంతాల నుంచే సరఫరా జరిగేదని, ఇప్పుడు సిద్దిపేట, మహబూబ్‌నగర్ వంటి దూర ప్రాంతాల నుంచి కోళ్లు తెప్పించాల్సిన పరిస్థితి ఏర్పడిందని చికెన్ షాపుల యజమాన్యాలు చెబుతున్నాయి. మరోవైపు, ఈ కొరతను ఆసరాగా చేసుకుని ప్రముఖ సంస్థలు పరస్పరం కుమ్మక్కై షాపుల యజమానులకు ఇచ్చే మార్జిన్‌ను తగ్గించాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చికెన్ ధర పెరగడంతో చాలా మంది కొనుగోలు తగ్గించారు. గతంలో కిలో తీసుకునే వారు ఇప్పుడు 500-750 గ్రాములే తీసుకుంటున్నారు. ధరలు పెరగడంతో అమ్మకాలు 30-40 శాతం తగ్గాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. ఇక, నాటు కోడి ధరలైతే మరింత భారంగా మారాయి. గతంలో నాటు కోడి లైవ్ బర్డ్ కిలో రూ.400 ఉండగా, ఇప్పుడు రూ.500కు చేరింది. కాగా, తెలంగాణలో ప్రతి రోజు 11 లక్షల కిలోల చికెన్ అమ్మకాలు జరుగుతాయని తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి తెలిపారు. ఉదయం ఎండ..రాత్రిపూట చలి ఉండడంతో వాతావరణ హెచ్చుతగ్గులకు కోళ్లు తట్టుకోలేకపోతున్నాయని చెప్పారు. సాధారణంగా ఇంతకు ముందు ఒక కోడి రెండున్నర నుంచి మూడున్నర కిలోల వరకు బరువు వచ్చేదని, ఇప్పుడు వేసవి ప్రభావం వల్ల కిలోన్నర మాత్రమే ఉంటుందని, బరువు తగ్గడంతో ఆ ప్రభావం ధరపై పడుతోందని వివరించారు. కాగా, చికెన్ ధర పెరుగుతుండగా.. కోడిగుడ్ల ధర మాత్రం పడిపోయింది. నెల క్రితం వరకు గుడ్ల కొరత ఉండడంతో ఒక్క గుడ్డు ధర రూ.8కి చేరింది. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం, ముఖ్యంగా ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా ఎగుమతులు తగ్గిపోవడంతో దేశీయ మార్కెట్‌లోనే గుడ్ల నిల్వలు పేరుకుపోతున్నాయి. సప్లై పెరిగి డిమాండ్ తగ్గడంతో వాటి ధరలు గణనీయంగా తగ్గాయి. ప్రస్తుతం గుడ్డు ధరను రిటైల్‌గా రూ.4.50 నుంచి రూ.6 వరకు విక్రయిస్తున్నారు. డజను గుడ్లు రూ.60 దాకా అమ్ముతున్నారు.



## రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి

# ‘ఇందిరమ్మ జీవిత బీమా’

ోట్ల అంచనాలతో రూపొందించిన ఈ బడ్జెట్‌లో, రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పలు కీలక పథకాలను ప్రకటించారు. అందులో భాగంగానే ‘ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం’ అమలుకు ప్రాధాన్యత ఇచ్చారు.

## జలం -- జీవన జ్యోతి

నిజామాబాద్ రూరల్: మార్చ్, 22 (ప్రజా జ్యోతి )



నిశీథిలోనూ వినిపించే నిశ్శబ్ద గానం---
అది జలధారల మృదుస్పర్శ;
చుక్కగా పడి నేలను తాకే వేళ,
భూమి హృదయం హర్షంతో కొట్టుకుంటుంది।

అదృశ్యంగా సాగిపోతున్న ప్రతి చుక్కలో,
అనంతకాలపు ఆశలు దాగి ఉంటాయి;
దాన్ని అర్థం చేసుకున్న మనసే మహోన్నతం,
దాన్ని వృధా చేసిన వేళ కాలమే ప్రశ్నిస్తుంది।


వెలుగు చూడని విత్తనాలకైనా జీవం ఇచ్చేది,
నిశ్శబ్దంగా జారే నీటి కరుణ;
ఆ కరుణను కాపాడే చేతులే,
భవిష్యత్తు వేదికను నిర్మించే శిల్పులు।
ఎండిన నేలపై పగుళ్లు పడిన వేళ,
ఆర్తనాదం వినిపించేది ప్రకృతిదే;
ఆ స్వరం అర్థం చేసుకున్న మనిషి,
జలాన్ని దేవతగా భావించి కాపాడతాడు।

ఇంటి తలుపు దగ్గర జారే ఒక చుక్కనుంచి,
ప్రపంచపు ప్రవాహాల వరకూ---
సంరక్షణ అనే ఒక చిన్న నిర్ణయం,
విశాలమైన మార్పుకు మార్గదర్శకం అవుతుంది।

జలమే కాదు---మనసాక్షి కూడా అదే,
దాన్ని కాపాడటం అంటే మనల్ని మనం కాపాడటం;
చుక్కను దాచిన వేళ చరిత్ర నిలుస్తుంది.

ప్రకృతికి మనం ఇచ్చే అతి పెద్ద కానుక ‘నీటి సంరక్షణ
నీటిని ప్రతి ఒక్కరూ ఆదా చేయాలని కోరుకుంటూ...

రచన: మంజుల పత్తిపాటి
యాదాద్రి భువనగిరి జిల్లా



# ఆరు గ్యారంటీల అమలుకి మూగబోయిన బడ్జెట్

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 22. (ప్రజాజ్యోతి)**

బిఆర్ఎస్ మాచారెడ్డి మండల శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూశాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకి ఆరు గ్యారంటీలాని అధికారం లోకి వస్తే అమలు చేస్తాము అన్ని నమ్మబాలికి, ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలని మోసం చేస్తున్నది అన్ని, రైతంగాన్నికి, విద్య రంగానికి,మహిళలకి,ఇలా అన్ని వర్గాలని కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తూ కాలయాపన చేస్తుంది అన్ని మాచారెడ్డి మండల అధ్యక్షులు పగడాల బాలచంద్రం విమర్శించారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మూడు బడ్జెట్లు ప్రవేశ పెట్టిన ఇప్పటి వరకు ఆరు గ్యారంటీల అమలుకు బడ్జెట్ కేటాయించకపోవడం శోచనీయం అని, ప్రజలకు సంక్షేమము, అభివృద్ధిలని పూర్తిగా దూరం చేసి రోజుకో మాట పూటకో లెక్క మాట్లాడుతూ కాలయాపన చేస్తున్నది అని విమర్శించడం జరిగింది.రానున్న రోజులల్లో కాంగ్రెస్ పార్టీ చిత్తు చిత్తు గా ఓడిపోవడం ఖాయం అని తెల్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు హంజీ నాయక్, శ్రీశైలం, సుదర్శన్ గౌడ్, మాజీ కో ఆప్షన్ అబ్దుల్



ఖాన్, మాజీ ఉప సర్పంచులు హేమ్లు నాయక్, తోకల కిషన్, మల్లేష్ యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తపస్వి రామారావు మహారాజ్ ట్రస్ట్ స్వచ్ఛంద ఆధ్వర్యంలో అన్నదానం



**గాంధారి, మార్చి 22 (ప్రజాజ్యోతి )**

నిజామాబాద్‌లో శ్రీ జగదాంబ దేవి, శ్రీ సేవాలాల్ మహారాజ్, శ్రీ శ్రీ శ్రీ రామ్ రావు మహారాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాలధారణ చేపట్టిన మహారాజ్‌లకు ఆదివారం ఘనంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పౌరదేవి పీఠాధిపతి బాబు సింగ్ మహారాజ్, మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర కమిషన్ డైరెక్టర్, ఎమ్మెల్సీ రాములు నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. లబనా సమాజ్ అధ్యక్షుడు తాన్ సింగ్ ఆహ్వానం మేరకు పాల్గొని మహారాజ్‌లను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. దీక్ష విరమణ సందర్భంగా భోగ్ బండారు నిర్వహించి, అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాలధారణలో ఉన్న మహారాజ్‌లు హారతి తీసుకుని దీక్షను విరమించారు. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి మాలధారణ చేపట్టిన స్వాములు పెద్ద సంఖ్యలో హాజరై బాబు సింగ్ మహారాజ్ ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాములు నాయక్ మాట్లాడుతూ భక్తి కార్యక్రమాలు సమాజ ఐక్యతకు దోహదపడతాయని పేర్కొన్నారు. లబనా సమాజ్ అధ్యక్షుడు తాన్ సింగ్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలధారణ వేసుకున్న మహారాజ్ లు, బంజారా నాయకులు, కారోబార్లు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్యాసం పల్లి రైతు వేదికల రైతు నేస్తం కార్యక్రమం

**కామారెడ్డి రూరల్ మార్చి 22 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలంలోని క్యాసం పల్లి క్లస్టర్ పరిధిలో గల క్యాసం పల్లి రైతు వేదిక ఆదివారం సందడి చేసింది. మధ్యాహ్నం 3:30 గంటలకు నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమం రైతుల భారీ హాజరుతో విజయవంతంగా జరిగింది. దృశ్య-శ్రవణ మాధ్యమం (వీడియో కాన్ఫరెన్స్) ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయడంతో గ్రామీణ ప్రాంత రైతులు కూడా ప్రభుత్వ కార్యక్రమాన్ని సమీపంగా వీక్షించే అవకాశం లభించింది.

ఈ కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి వర్చువల్‌గా పాల్గొని రాష్ట్రవ్యాప్తంగా రైతులకు కీలక నిర్ణయాలను ప్రకటించారు. ఆయన చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం నిర్వహించడంతో పాటు రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈ చర్యలతో రైతులకు ఆర్థిక భరోసా కలిగించడమే కాకుండా వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న కట్టుబాటును స్పష్టంగా తెలియజేశారు.


ముఖ్యమంత్రి తన ప్రసంగంలో మాట్లాడుతూ, రైతు సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి మూలస్తంభమని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన ప్రతి సాయం ప్రభుత్వం అందిస్తుందని, సాగునీరు, విత్తనాలు, ఎరువులు, మార్కెటింగ్ సదుపాయాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. రైతులు ఆధునిక పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు.

ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు క్యాసం పల్లి క్యాసం పల్లి తండా రాఘవపూర్ నర్సన్న పల్లి గ్రామాలకు చెందిన రైతు క్యాసం పల్లి తండా సర్పంచ్ భూక్య శ్రీనివాస్ క్యాసం పల్లి ఉప సర్పంచ్ శ్రీధర్ రెడ్డి సోదరులు, సోదరీమణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రైతుల ఉత్సాహం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసారం అయిన కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షిస్తూ ముఖ్యమంత్రి ప్రసంగాన్ని శ్రద్ధగా వినిపించారు.

ఈ సందర్భంగా ఏ ఓ పవన్ ఏఈఓ తేజస్విని మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ పథకాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతు వేదికలు రైతులకు అవగాహన కల్పించే కేంద్రాలుగా నిలుస్తాయని తెలిపారు.



ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు గ్రామస్థులు పూర్తి మద్దతు తెలియజేశారు



## ఎన్నిసార్లు చెప్పిన అధికారుల తీరు మాత్రం మారదు..?



**డోంగ్లి మండలం మార్చి 22 (ప్రజాజ్యోతి)**

డోంగ్లి మండలం లింబూర్ గ్రామంలో ఎస్సీ కమిటి హాల్ వద్ద సమీపంలో ప్రధాన రహదారి పక్కన మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ కావడంతో తవ్విన గుంత వాహనదారులకు శాపంగా మారింది. మరమ్మతుల కోసం గుంత తవ్వి వదిలేయడంతో నిత్యం జన సంచారం ఉండే ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు స్పందించి మరమ్మతులు చేసి గుంతను పూడ్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు....

## నర్మెటలో రైతు ఉత్సవాలు...
## భారీగా తరలివెళ్లిన గాంధారి రైతులు



**గాంధారి, మార్చి 22 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల రైతులు ఆదివారం సిద్దిపేట జిల్లా నర్మెటలో నిర్వహించిన రైతు ఉత్సవాల్లో భారీగా పాల్గొన్నారు. ఈ విషయాన్ని మండల వ్యవసాయ అధికారి రాజలింగం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై రైతు భరోసా ఉత్సవాల్లో భాగంగా రైతులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి చర్చలు జరిపి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించినట్లు అధికారులు తెలిపారు.రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ సహాయ పథకాలపై వివరాలు అందించేందుకు ఈ ఉత్సవాలు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో గాంధారి మండలానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**-5 గురు అరెస్ట్...**

**-13,910 నగదు,04 మోటార్ సైకిళ్లు,5 సెల్ ఫోన్లు స్వాధీనం...**

**సదాశివనగర్, మార్చి 22 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం లోని మర్కల్ గ్రామ పరిసర ప్రాంతంలో నమ్మకమైన సమాచారం మేరకు పోలీసులు దాడి నిర్వహించారు. అక్రమ జూదం (పేకాట) నిర్వహణ జరుగుతున్నట్లు తెలుసుకొని పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి ఐదుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద గల నగదు 13,910 రూపాయల నగదు, 4 మోటార్ సైకిల్ 5 సెల్ ఫోన్లు ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై ఎస్సై పుష్ప రాజ్. మాట్లాడుతూ మండల కేంద్రంలో వివిధ గ్రామాల పరిధిలో ఎలాంటి నిషేధిత ఆటలు ఆడడం గానీ ఆటలు ఆడడం వారిని ప్రోత్సహించడం గాని చేయరాదు అన్నారు. మీ గ్రామాలలో పేకాట ఆడుతున్నట్లు తెలిసిన అట్టి సమాచారాన్ని పోలీసు వారికి తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.



# నర్మేట లో రైతు ఉత్సవాలు-భారీగా తరలివెళ్లిన రైతులు

## -నర్మేట లో ఫ్యాక్టరీని సందర్శించిన సదాశివనగర్ మండల రైతులు..





**సదాశివనగర్, మార్చి 22 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల రైతులు ఆదివారం సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మేట గ్రామం లో నిర్వహించిన ప్రజా పాలన రైతు ఉత్సవాల్లో భాగంగా భారీగా రైతులు బయలుదేరారు. నూతనంగా నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నీ సందర్శించడానికి మర్కల్, పద్మాజీ వాడి,కాల్వరాల్, తీర్మాన్ పల్లి, ఈ గ్రామాలతో పాటు వివిధ గ్రామాల రైతులు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ సందర్శించడానికి బయలుదేరారు. రైతులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు రైతులను ఈ పర్యటనకు తీసుకెళ్లినట్లు మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి. తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై రైతు భరోసా ఉత్సవాల్లో భాగంగా రైతులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి చర్చలు జరిపి ప్రభుత్వ పథకాల పై అవగాహన కల్పించినట్లు అధికారులు తెలిపారు. రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం,ప్రభుత్వ పథకాల పై వివరాలు అందించేందుకు ఈ ఉత్సవాలు దోహద పడుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సదాశివనగర్ మండలానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దోమల నివారణకు ఫాగింగ్

## - పాత వాటర్ ట్యాంక్‌ను పరిశీలించిన సర్పంచ్ వినీల ఏఈ శ్రీనివాస్





**కామారెడ్డి రూరల్ మార్చి 22 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామంలో దోమల నివారణకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఫాగింగ్ చేపట్టడంతో పాటు, దోమల పెరుగుదలకు కారణమయ్యే డ్రైనేజీ కాలువలను శుభ్రపరిచారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎడ్ల వినీల నరేష్ మాట్లాడుతూ, దోమల ద్వారా వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.అదేవిధంగా గ్రామంలోని పాత వాటర్ ట్యాంక్ పైకప్పు కూలిపోవడంతో, ఆ ప్రాంతాన్ని సర్పంచ్ ఎడ్ల వినీల నరేష్ ఏ ఈ శ్రీనివాస్ సెక్రెటరీ పరిశీలించారు. గ్రామపంచాయతీ సెక్రటరీ, ఏఈ మరియు ఇతర అధికారులు కూడా అక్కడికి చేరుకుని పరిస్థితిని అంచనా వేశారు. త్వరలోనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో గ్రామ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో పరిశుభ్రత, భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టి అవసరమైన చర్యలు కొనసాగిస్తామని సర్పంచ్ పేర్కొన్నారు.



## జక్రాన్ పల్లి మండలంలో శిలాతీర్థ శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**నిజామాబాద్ రూరల్: మార్చ్, 22 (ప్రజా జ్యోతి)**

జక్రాన్ పల్లి మండలంలోని తొర్లికొండ గ్రామంలో గల శిలాతీర్థ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 27న ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డిని ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రికను అందజేశారు.

బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న రథయాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులకు ఆశీర్వచనాలు అందించాలని ఆలయ కమిటీ తరఫున ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేయాలని గ్రామస్థులు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కిరణ్ అనుపమ్, గ్రామస్థులు శ్రీనివాస్ గౌడ్, నల్ల గంగారెడ్డి, నర్సారెడ్డి, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ..బంగారం వెండి, నగదు అపహరణ



**నాగిరెడ్డిపేట్,మార్చి22(ప్రజాజ్యోతి):**

తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని దొంగలు చోరీకి పాల్పడిన ఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని ఛీనూర్ గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఛీనూర్ గ్రామానికి చెందిన బోయిని సురేష్ కుటుంబ సభ్యులతో కలిసి మండల కేంద్రంలో జరుగుతున్న నల్ల పోచమ్మ జాతరకు ఇంటికి తాళం వేసి వెళ్లారు.ఆదివారం వేకువ జామున ఇంటికి వచ్చి చూడగా తాళం పగలగొట్టి ఉందని ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉందని తెలిపారు.గుర్తుతెలియని దొంగలు ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో గల 6 మసాలా బంగారం,9 తులాల వెండి పట్టీలు,5 తులాల చేతి కడెం,2తులాల ఉంగరాలతోపాటు 20వేల నగదును దొంగిలించినట్లు సురేష్ ఫిర్యాదులో పేర్కొన్నారు.సంఘటన స్థలానికి క్లూస్ టీం వారు సందర్శించి వేలిముద్రలను పరిశీలించినట్లు ఎస్సై తెలిపారు.సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అంగరంగ వైభవంగా నల్ల పోచమ్మ రథోత్సవం



**నాగిరెడ్డిపేట్,మార్చి22(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం వేకువజామున రథోత్సవంను అత్యంత వైభంగా నిర్వహించారు. ఉగాది పండగ సందర్భంగా అమ్మవారికి మూడు రోజులపాటు జాతర ఉత్సవాలను నిర్వహించారు. చివరి రోజైన ఆదివారం వేకువ జామున ఆలయ కమిటీ సభ్యులు, అమ్మవారి భక్తులు ఆధ్వర్యంలో వారికి ప్రత్యేక పూజలు చేసి గా తీర్చిదిద్దున రథంపై అమ్మవారిని ప్రతిష్టించి, డప్పు సప్పులతో, పునకాలతో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.ఈ రథోత్సవంను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారి దర్శనంతో పరవశించిపోయి రథంను లాగారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## చోరికి గురైన ద్విచక్ర వాహనం..

**నాగిరెడ్డిపేట్, మార్చి22( ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలో రోడ్డు పక్కనే పెట్రోల్ బంకు వద్ద నిలిపి ఉన్న ద్విచక్ర వాహనం చోరికి గురేనట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం లింగంపేట్ మండలం శెట్పల్లి సంగారెడ్డి గ్రామానికి చెందిన పోతరాజు బాబు తన ఫ్యాషన్ ప్రో ఝా17ూ0654 వాహనంపై తన కుటుంబ సభ్యులతో కలిసి గోపాల్ పేట్ లో జరుగుతున్న నల్ల పోచమ్మ జాతరకు వచ్చి ఆ వాహనాన్ని పెట్రోల్ పంపు వద్ద పార్క్ చేసి జాతరకు వెళ్లారు.జాతర ముగించుకొని ఆదివారం వేకువ జామున వచ్చి చూడగా వాహనం కనిపించలేదు.దీంతో పోలీసులకు అశ్రయించాడు. దింతో బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో బీసీ లకు తీవ్ర అన్యాయం

**మోర్తాడ్ మార్చ్ 22(ప్రజా జ్యోతి)**

ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్లో బీసీల బడ్జెట్ సంవత్సరానికి 20 వేల కోట్ల చొప్పున, 5 సంవత్సరాలకు లక్ష కోట్లు కేటాయించి బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి విద్య, ఉద్యోగ రాజకీయాల్లో 42% రిజర్వేషన్ కల్పిస్తామని మాయ మాటలు చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత అసలు బీసీ లను పూర్తిగా నిర్వీర్యంగా చేసారని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి అన్నారు. ఆదివారం మోర్తాడ్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రిజర్వేషన్ విషయం కేంద్ర ప్రభుత్వ అధీనములో ఉన్నందున కనీసం రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఉన్న రాష్ట్ర బడ్జెట్, బీసీ సబ్ ప్లాన్ కేటాయింపులు మీ అధీనంలో ఉన్నవి కదా. అలాంటపుడు 56% ఉన్న జనాభా కు 12,511 వేల కోట్లు కేటాయించి చేతులు దులుపు కోవడం జరిగింది. అధికారం లోకి వచ్చి 3 వ బడ్జెట్ వరకు కూడా మీరు యిచ్చిన హామీలు నెరవేర్చలేదు, మరీ ఎప్పుడు నెరవేర్చుతారు. ఇదే విధంగా 2 సంవత్సరాలు నడిపి ఎన్నికలకు వెళుదామని అనుకుంటే మీ భ్రమ. ప్రభుత్వం ఎన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టిన గాని చివరి వరకు విద్య,ఉద్యోగ, రాజకీయలో 42% అమలు చేయక పోతే వచ్చే ఎన్నికల్లో ఏ విధంగా ప్రభుత్వానికి గుణ పాఠం చెప్పాలో చెప్పి తీరుతారనిఅందుకు నిదర్శనం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 17.33% రిజర్వేషన్ ప్రకటించి ఎన్నికలు నిర్వహిస్తే గ్రామ సర్పంచ్ లుగా గెలిచినది 52%, మున్సిపల్




ఎన్నికల్లో 61% మున్సిపాల్ ఛైర్ పర్సన్ లుగా గెలుపొందినరు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటి కైనా బీసీ ల గురించి ఆలోచించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బెజ్జరం గంగాధర్, మోర్తడ్ మండల కార్యదర్శి వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27న సాయిబాబా వేడుకలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన ఈఓ ఆలయ అర్చకులు



**నిజామాబాద్ రూరల్: మార్చి, 22 (ప్రజా జ్యోతి )**

డిచ్‌పల్లి మండలంలోని మాధవ్ నగర్ సాయిబాబా ఆలయంలో ఈ నెల 27న నిర్వహించనున్న స్వామివారి జన్మోత్సవ వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఈ వేడుకలకు హాజరుకావాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డిని ఆలయ అర్చకులు మాణిక్య శర్మ, ఈఓ రవీందర్‌లు ఆహ్వానించారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యేను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం శాలువాతో సన్మానించి వేడుకలకు విచ్చేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు పాల్గొని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.

# జలమే జీవం... భవిష్యత్తు కోసం ప్రతి బొట్టును కాపాడుకుందాం

**( మార్చ్ 22ప్రపంచ జల దినోత్సవం ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం)**

**నిజామాబాద్ రూరల్: మార్చ్, 22 (ప్రజా జ్యోతి)**

మార్చ్ 22 ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా నీటి విలువను గుర్తు చేసుకోవాల్సిన సమయం ఇది. జీవరాశులన్నింటికీ ఆధారం అయిన నీరు నేడు అరుదైన వనరుగా మారుతోంది. భూమిపై నీరు సమృద్ధిగా ఉన్నప్పటికీ, త్రాగునీటిగా ఉపయోగించగలిగేది చాలా కొద్ది మాత్రమే. జనాభా పెరుగుదల, వాతావరణ మార్పులు, అతి వినియోగం వంటి కారణాలతో నీటి కొరత తీవ్రమవుతోంది.గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాలు రోజురోజుకు తగ్గిపోతున్నాయి. చెరువులు, కుంటలు, వాగులు ఎండిపోతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఒకప్పుడు సంవత్సరమంతా నీటితో కళకళలాడిన వనరులు నేడు కరువు కాటుకు గురవుతున్నాయి. వ్యవసాయం, పశుపోషణ, గృహ అవసరాలన్నీ నీటిపైనే ఆధారపడటంతో, ఈ పరిస్థితి రైతులకు మరింత కష్టాలను తెస్తోంది.నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం. వర్షపు నీటిని నిల్వ చేయడం (రైన్ వాటర్ హార్వెస్టింగ్), చెరువుల పునరుద్ధరణ, నీటి వృథాను నివారించడం వంటి చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో నీటి సమస్యను కొంతవరకు తగ్గించవచ్చు. ఇంటి వద్దే చిన్న మార్పులు---ట్యాపులు మూసివేయడం, అవసరానికి మించి నీటిని వినియోగించకపోవడం---వంటి అలవాట్లు కూడా పెద్ద మార్పుకు దారి తీస్తాయి.



ప్రభుత్వాలు కూడా పలు పథకాల ద్వారా నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. కానీ ప్రజల సహకారం లేకుండా ఈ ప్రయత్నాలు ఫలించవు. అందరూ కలిసికట్టుగా నీటి విలువను అర్థం చేసుకుని చర్యలు తీసుకుంటేనే రాబోయే తరాలకు నీటి భద్రతను కల్పించగలం.

ఈ జల దినోత్సవం సందర్భంగా "నీటిని కాపాడితేనే జీవాన్ని కాపాడినట్టే" అనే సందేశాన్ని మనసులో పెట్టుకుని ప్రతి బొట్టును విలువైనదిగా భావిద్దాం. భవిష్యత్తు తరాలకు సురక్షితమైన నీటి వనరులను అందించడం మనందరి బాధ్యత.

## ఉగాది పురస్కారం అందుకున్న ధర్పల్లి వాసి



**ధర్పల్లి: మార్చి/22 ( ప్రజా జ్యోతి)**

ఉగాది సందర్భంగా ఈరోజు 22 మార్చి 2026 సంవత్సరంలో సాయంత్రం హైదరాబాదులో కేబీఆర్ కన్వెన్షన్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన సినీ నటుడు బాబు మోహన్, నిఖిల్ చేతుల మీదుగా ఉగాది పురస్కార్ అవార్డు ను లాబిశెట్టి మహేష్ అందుకున్నారు. ట్రైనర్ గా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ రచయితగా తన రచనల ద్వారా యువతకు దిశా నిర్దేశం చేస్తున్నటువంటి లాబిశెట్టి మహేష్ కుమార్ కి వందే భారత్ ట్రస్ట్ , లయన్స్ క్లబ్ సంయుక్తంగా ఉగాది పురస్కారాన్ని అందజేయడం జరిగింది మహేష్ కుమార్ అవార్డు అందుకోవడం గర్వకారణం అని గ్రామస్తులు ప్రశంసలు అందజేస్తున్నారు.

# మున్సిపల్లో పట్టణ ప్రణాళిక విభాగం. ఉందా ...?

## ఇరిగేషన్ నోటీసులు ఇచ్చినా నిర్మాణం

**ఆర్మూర్,మార్చి 22 (ప్రజాజ్యోతి)**

ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో నివాసిత,వాణిజ్య భవన అక్రమ నిర్మాణాలను ఇష్టానుసారంగా నిర్మించు కుంటున్నారు.భవన అనుమతుల సమయంలో తీసుకునే ప్లాన్ ప్రకారం కాకుండ దానికి విరుద్ధంగా అక్రమ నిర్మాణాలను యదేచ్ఛగా నిర్మాణం చేసుకుంటున్నారు.మున్సిపల్ పరిధిలోని పదవ వార్డులో కెనాల్ కు దగ్గర్లోనే భవన నిర్మాణం చేపట్టారు.మాములుగా గృహానికి పర్మిషన్ తీసుకొని వాణిజ్య భవనాన్ని నిర్మిస్తున్నారు. ప్రణాళిక విభాగం






మున్సిపల్అధికారులఅండదండాలు ఉన్నాయి చూద్దామనే ధోరణిలో నిర్మిస్తూ నిబంధనలు అతిక్రమించి భవన నిర్మాణశీ చేస్తూ సవాల్ విసురుతున్నారు. మున్సిపల్ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు.అనుమతికి విరుద్ధంగా అక్రమ నిర్మాణం పనులు మాత్రం చక చక జరుగుతున్నాయి.అనుమతులు తీసుకున్న తర్వాత నిర్మాణాలుచేయాలిఆలా పరిశీలించక పోవడంతోనే అసలు సమస్యకు కారణంగా తెలుస్తుంది. నిబంధనలు ఉల్లంఘించడం,సెట్ బ్యాక్ లేకపోవడం,మెట్లు బయటకు రావడం,రోడ్డును ఆక్రమించడం వంటివి పట్టణ ప్రణాళిక విభాగానికి కనిపించడం లేదు.ఫిర్యాదులు వస్తే నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకొంటున్నారు.మున్సిపల్ అధికారులు ఇకనైనా అనుమతులు లేని ఇలాంటి నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిందిగాఅక్కడి ప్రజలు కోరుతున్నారు.

## నివాసపు గృహం పై విద్యుత్ తీగలు

**రుద్రూరు ప్రజా జ్యోతి**

నిజామాబాద్ జిల్లా సులేమాన్ ఫారం గ్రామంలో ఓ ఇంటిపై విద్యుత్ కలెక్షన్ ఉంది ఈ విద్యుత్ కలెక్షన్ వల్ల ఇంట్లోకి కరెంట్ షాక్ వస్తుందని దీంతో గత సుమారు సంవత్సరంనర లేక రెండు సంవత్సరాల నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యుత్ శాఖ అధికారులకు చాలా సార్లు చెప్పినా పట్టించుకోవటం లేదని తగిన సామలు తీసుకో రమ్మని అంటే సొంత డబ్బులతో సామాన్లు తీసుకువచ్చిన విద్యుత్ తీగలను తొలగించడం లేదని విద్యుత్ తీగలు ఇంటి పైన ఉండటం వల్ల ఇంట్లోకి కరెంట్ షాక్ వస్తుందని చాలా ఇబ్బంది పడుతున్నామని ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో భయం గుప్పిట్లో బతుకుతున్నామని ఇప్పటికైనా తమ సమస్యలు పరిష్కరించాలని హైదర్ అనే వ్యక్తి తన గోడును మీడియాకు విన్నవించారు.

